పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు

బషీరాబాద్, నవంబర్ 27 : కొర్విచేడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో మొత్తం 63 మంది విద్యార్థులు ఉండగా వారందరికి వైద్య పరీక్షలు చేశారు. అందులో నలుగురు విద్యార్థులకు తాండూరు జిల్లా దవాఖానకు కంటి పరీక్షల నిమిత్తం పంపించారు. మిగతా విద్యార్థుల కు ఆల్బెండజోల్ టాబ్లెట్స్, ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్‌లు ఇచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్ సుభాష్, ఏఎన్ఎం, అంగన్‌వాడీ ఆయా ఉన్నారు.

కేజీబీవీలో నాన్‌టీచింగ్ సిబ్బందికి..

కులకచర్ల, నవంబర్ 27: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో నాన్‌టీచింగ్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కేజీబీవీ పాఠశాల ఎస్‌వో దేవి తెలిపారు. కులకచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ వాజిహుద్దీన్ ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలలో ఉన్న 9 మంది నాన్‌టీచింగ్ సిబ్బందికి టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది నవీన్‌కుమార్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తేలికపాటి నేలలో పత్తి సాగుతో అధిక ఫలసాయం

సమావేశంలో మాట్లాడుతున్నఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ లక్ష్మణ్

యాలాల, నవంబర్27: తేలికపాటి నేలలో పత్తి సాగు చేయడం వల్ల అధిక ఫలసాయం లభిస్తుందని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం తాండూరు ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ కాటన్ రీసెర్చ్ ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా క్షేత్ర పర్యటన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే అధికంగా దిగుబడి లభిస్తుందన్నారు. పత్తి సాగులో కలుపు నివారణ చర్యలను ప్రతి ఒక్కరూ సకాలంలో పాటించాలన్నారు. ఎరువులను తగిన మోతాదులో వాడాలన్నారు. నీటిని అవసరమైన మేరకే పత్తికి అందించాలన్నారు. విత్తనాలు విత్తే సమయంలో తగిన ఎడం పాటించాలన్నారు. తెగుళ్ల నివారణకు తగిన యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు.

తరగతి గదిలో సెల్‌ఫోన్లు వాడొద్దు

ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎంఈవో వెంకట్

దోమ, నవంబర్ 27: తరగతి గదిలో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్లను వాడవద్దని ఎంఈవో వెంకట్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక అధికారి హన్మంతరావుతో కలిసి ఎంఈవో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోతే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో తప్పనిసరిగా స్పోర్ట్స్,క ల్చరల్ యాక్టివిటీస్ పీరియడ్‌ను అమలు చేయాలన్నారు. విద్యార్థులు కూడా ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్‌లకు దూరం గా ఉండేందుకు వారికి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను వారు కోరారు.ఈ కార్యక్ర మంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు లాల్యానాయక్, ఆంజనేయులుగౌడ్,ఆయా పాఠ శాలల హెచ్‌ఎంలు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కులకచర్ల, నవంబర్ 27 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో ఈ నెల 11న ప్రమాదవశాత్తు ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోవడంతో ఆ కుటుంబానికి స్టార్ క్రికెట్ జట్టు నుంచి ఆర్థిక సాయం అందించారు. ఆరువేల రూపాయల నగదు, రూ.1800విలువ చేసు రైస్ కుక్కర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ క్రికెట్ జట్టు సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప దేవాలయ వార్షికోత్సవం

తాండూరు, నవంబర్ 27: తాండూరు పట్టణం అయ్యప్పనగర్‌లో వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ 29వ వార్షికోత్సవం బుధవారం ఆలయకమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి రాత్రి వరకు గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక వాహనంలో అయ్యప్ప స్వామి శోభాయాత్రను తాండూరు పట్టణంలోని ప్రధాన పురవీధుల వెంబడి కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భజనలు, పేటతుళ్లై నృత్యాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తి శ్రద్ధలతో భక్తులు పాల్గొని మణికంఠునికి మొక్కులు చెల్లించుకున్నారు.

బాల్య వివాహాలు నేరం

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి నాగుల శిల్ప

పరిగి, నవంబర్ 27: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప పేర్కొన్నారు. బాల్య వివాహాలు చేసుకోవాలని ఎవరైనా ఒత్తిడి తీసుకువచ్చినా, ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిసినా వెంటనే పోలీస్‌స్టేషన్ లేదా చైల్డ్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. పరిగి పట్టణ సమీపంలోని తుంకులగడ్డలో గల గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల గురుకులంలో బుధవారం జరిగిన బాల వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న జడ్జి నాగుల శిల్ప మాట్లాడుతూ బాల్య వివాహాలపై తాము చెబితే స్పందిస్తారో లేదోననే ఆలోచన వద్దని, ఎవరు చెప్పినా వెంటనే అధికారులు స్పందిస్తారన్నారు. దేశంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగవారికి 21 సంవత్సరాలు వివాహ వయస్సు అని, 18 ఏళ్లలోపు ఆడపిల్లలకు పెళ్లి చేయాలని చూస్తే నేరమవుతుం దన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో జడ్జి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నరేంద్రయాదవ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గౌస్‌పాషా, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహేశ్వరి, విద్యార్థునులు పాల్గొన్నారు.

మర్పల్లి: బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చైల్డ్‌లైన్ మండల కోఆర్డినేటర్ యాదయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొత్తాపూర్, బూచన్‌పల్లి గ్రామాల్లో బాల్య వివాహాల

జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప

నిషేధంపై ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యాదయ్య మా ట్లాడుతూ చిన్న తనంలో వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటా యని, బాల్య వివాహాల వల్ల వచ్చే సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంట్వారం: బాల్య వివాహాలను అరికట్టవలసిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందని ఎంపీడీవో రాములు అన్నారు. బుధవారం మండల కేం ద్రంలో బాల వివాహముక్త్ భారత్ కార్యక్రమాన్ని ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో పెండ్లిండ్లు చేయడం వల్ల తల్లీబిడ్డ ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుం దన్నారు. బాలికలకు మంచి విద్యను అందించి ఉన్నతులుగా తీర్చిదిద్దా లని వివరించారు. అంతకు ముందు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, ఎంఈవో వెంకటేశ్వరరావు, ఎంపీవో నాగరాజు, ఏపీఎం దౌలయ్య, ప్రిన్సిపాల్ బ్యూల, మండల సమైక్య అధ్యక్షురాలు స్వరూప, పంచాయతీ కార్యదర్శి గోపాల్, అంగన్‌వాడీ టీచర్లు అనసూయ, రేణుకా దేవి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తాపూర్ లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు..

పెచ్చులూడుతున్న పాఠశాల భవనం

భవనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో చంద్రప్ప

బంట్వారం/కోట్‌పల్లి, నవంబర్27: మండల పరిధిలోని బార్వాద్‌తండా ప్రాథమిక పాఠశాల భవనం పెచ్చులూడుతున్న విషయాన్ని తెలుసుకుని ఎంఈవో చంద్రప్ప బుధవారం సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను గ్రామ పంచాయతీ భవనంలోకి మార్చారు. అలాగే పాఠశాల విద్యార్థులకు సరైన భోజనం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యను నేర్పాలన్నారు.

కార్మికుడి కుటుంబానికి పరిహారం ఇవ్వాలి

కార్మికులతో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు మహిపాల్, రామకృష్ణ

పరిగి, నవంబర్ 27 : పరిగి మండలం మాదారం సమీపంలోని ఫ్లైవుడ్ కంపెనీలో ఆత్మ హత్యకు పాల్పడిన కార్మికుడు మోహద్ కుటుంబానికి రూ.30లక్షలు పరిహారం అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.మహిపాల్, పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం కంపెనీలో పర్యటించి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫ్లైవుడ్ కంపెనీలో లేబర్ యాక్ట్ అమలు చేయడం లేదని, నివాస ప్రాంతాలలో కరెంటు, మంచినీటి సదుపాయం లేదన్నారు. చెత్త, చెదారంతో విషసర్పాలు వస్తున్నాయని తెలిపారన్నారు. పశువుల కొట్టం కంటే అధ్వాన్నంగా నివాస ప్రాంతాలు ఉన్నా యని పేర్కొన్నారు. కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. జిల్లా లేబర్ ఆఫీసర్ వెంటనే ఫ్లై వుడ్ కంపెనీని సందర్శించాలని ఆయన డిమాండ్ చేశారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి



వీరాపూర్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్, ఎంఈవో

కులకచర్ల, నవంబర్ 27: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని చౌడాపూర్ ఇన్‌చార్జి తహసీల్దార్ వెంకటేశ్, ఎంఈవో రాంచంద్రయ్య అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల పరిధిలోని వీరాపూర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీకి పూర్వవైభవం తెస్తాం

- నవాబుపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి
- బీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీల సభ్యులకు సన్మానం

బీఆర్ఎస్ గ్రామ కమిటీల అధ్యక్షులను సన్మానించిన అనంతరం నినాదాలు చేస్తున్న మండల బీఆర్ఎస్ నాయకులు

నవాబుపేట, నవంబర్27: పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని బీఆర్ఎస్ నవాబుపేట మండల అధ్యక్షుడు అనంతమోళ్ల దయాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం నవాబుపేట మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్ బీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీల సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న 32 గ్రామాల్లో గ్రామ కమిటీలను నియమించి సన్మానించడం చాలా సంతోషకరమైన విషయ మన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదకొండు నెలలు అయినా కూడా ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా అమలుకునోచుకోలేదన్నారు. సీఎంగా కేసీఆర్ ఉన్న సమయంలో రైతుబంధు, రైతుబీమా సమయానికి వచ్చేదని ఇప్పుడు ఎపుడు ఇస్తాడో కూడా తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంజేశారు. 29న నిర్వహించే దీక్షా దీవస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల, గ్రామాల కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారు విజయ్ కుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు శాంతికుమార్, పురుషోత్తం, కార్యనిర్వాహక కార్యదర్శి మాణిక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు దాసు గౌడ్, ప్రచార కార్యదర్శి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు, సోషల్ మీడియా అధ్యక్షుడు శేఖర్, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి జగన్‌రెడ్డి, కార్యదర్శి లోకేశ్, ఎస్సీ ప్రధాన కార్యదర్శి సంతోష్, బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి కావలి అజయ్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు అనిల్, నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ గ్రామ కమిటీల అధ్యక్షులు ఉన్నారు.

భవనం పైనుంచి పడి మహిళ మృతి

సరోగసికి వస్తే.. ప్రాణంపోయింది..

భర్త సంజయ్‌సింగ్, కుమారుడితో శ్రీతసింగ్(ఫైల్)

శేరిలింగంపల్లి, నవంబర్ 27: ప్రమాదవశాత్తు ఓ భవనం పై నుంచి కిందపడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన శ్రీతసింగ్(25)కు భర్త సంజయ్‌సింగ్, నాలుగేండ్ల కుమారుడు ఉన్నారు. రాయదుర్గం నాలెడ్జి సిటీ మైహోమ్ భుజా ఈ-బ్లాక్, ఫ్లాట్ నంబర్ 901లో నివసించే రియల్ వ్యాపారి రాజేశ్‌బాబు(55) భార్య, తల్లితో కలిసి నివసిస్తున్నాడు. అయితే రాజేశ్‌బాబుకు సంతానం లేకపోవడంతో మధ్యవర్తి సందీప్‌తో కలిసి సరోగసి ద్వారా పిల్లలను కనిచ్చేందుకు ఒడిశాకు చెందిన శ్రీతతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీనికి గాను పరిహారంగా రూ.10లక్షలు చెల్లించేందుకు ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం శ్రీతసింగ్ తన భర్త సంజయ్‌సింగ్, బాబుతో కలిసి అక్టోబర్ 24వ తేదీన నగరానికి వచ్చి మైహోమ్ భుజాలోని రాజేశ్‌బాబు ఇంట్లో ఉంటున్నది. అయితే శ్రీత రాజేశ్‌బాబు ఇంట్లో ఉంటుండగా, శ్రీత భర్త సంజయ్‌సింగ్, బాబు వాచ్‌మన్ గదిలో ఉంటున్నారు.

అధికారికంగా సరోగసి ప్రక్రియను ప్రారంభించేందుకు కోర్టుకు అప్పీల్ చేసుకోగా.. కోర్టు నుంచి అనుమతులు రావాల్సి ఉన్నది. వారం కిందట శ్రీత తనకు ఇక్కడ ఉండటం ఇష్టం లేదని, తిరిగి వెళ్లిపోదామని భర్త సంజయ్‌సింగ్‌కు చెప్పింది. అయినా భర్త వద్దని నచ్చజెప్పడంతో బలవంతంగా ఉంటుంది.

కాగా, మంగళవారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత శ్రీత సంజయ్‌సింగ్‌కు ఫోన్‌చేసి తనకు ఇక్కడ ఉండటం కష్టంగా ఉందని, ఉండలేకపోతున్నానని చెప్పినప్పటికీ భర్త మరోసారి నచ్చజెప్పాడు. కాసేపటికి ఇంట్లోని బాల్కాని నుంచి మూడు చీరలు ఒకదానికొకటి ముళ్లువేసి కింద అంతస్తుకు స్టేర్‌కేస్‌కు దిగి అక్కడి నుంచి పారిపోవాలని ప్రయత్నించింది. ఈ క్రమంలో మైహోమ్ భుజా 9వ అంతస్తు బాల్కని నుంచి కిందకు చీర సాయంతో దిగుతూ ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందింది. రాత్రి 2 గంటల సమయంలో శ్రీత మృతదేహాన్ని గమనించిన సెక్యూరిటీ గార్డు ఇంటి యజమాని రాజేశ్‌బాబుతోపాటు పోలీసులకు సమాచారం అందించారు.

రాయదుర్గం పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. వేధింపులు తాళలేక శ్రీత పారిపోయేందుకు ప్రయత్నించి ఉండవచ్చని భర్త సంజయ్‌సింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మనీలాండరింగ్ కేసు అంటూ..

డిజిటల్ అరెస్ట్ చేసి రూ.31.86 లక్షలు స్వాహా

సిటీబ్యూరో, నవంబర్ 27(నమస్తే తెలంగాణ): మనీలాండరింగ్ కేసు నమోదైందని డిజిటల్ అరెస్ట్ చేసి ఓ వ్యక్తి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.31.86లక్షలు దోచేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఫెడెక్స్ ఇంటర్నేషనల్ కొరియర్‌లో మీ పేరుతో వెళ్తున్న పార్సిల్‌లో గడువు తీరిన రెండు ఇండియన్ పాస్‌పోర్ట్స్, మూడు హార్డ్ డిస్క్‌లు, 5.5 కిలోల మందులు, 450 గ్రాముల ఎండీఎంఆర్ పట్టుబడిందని, మేము ముంబై పోలీసులమంటూ సైబర్ నేరగాళ్లు బాధితుడికి ఫోన్‌కాల్ చేశారు. ఈ పార్సిల్‌తోపాటు మనీలాండరింగ్‌లో మీపై అనుమానాలున్నాయి, బ్యాంకు ఖాతాలు తనిఖీ చేయాలంటూ స్కైప్ యాప్‌లో వీడియో కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ చేశారు. ఖాతా వివరాలు అన్ని తీసుకొని మీ ఖాతాలో ఉన్న డబ్బంతా ఆర్‌బీఐ ఖాతాలోకి పంపించాలంటూ సూచించారు. మీకు సంబంధం లేకుంటే 24 గంటల్లో పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌తో మీ డబ్బు మీకు తిరిగి వచ్చేస్తాయంటూ నమ్మించి రూ.31.86 లక్షలు దోచేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

అక్రమ నల్లా కనెక్షన్ల గుర్తింపు

ఏడుగురిపై క్రిమినల్ కేసు

సిటీబ్యూరో, నవంబర్ 27(నమస్తే తెలంగాణ): జలమండలి అధికారుల నుంచి అనుమతి లేకుండా అక్రమంగా నల్లా కనెక్షన్ తీసుకున్న ఏడుగురిపై క్రిమినల్ కేసు నమోదైంది. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నంబర్-18లోని శంషాబాద్ సెక్షన్ పరిధిలో ఉన్న కుమ్మరి బస్తీ, యాదవ్ బస్తీ, కప్పుగడ్డ ప్రాంతాల్లో నివసిస్తున్న బి.రవి, బి.కృష్ణ, బి.కుమార్, బి.అంజయ్య, మహబూబీ, కె.బాలరాజ్, టి.భాస్కర్‌లకు రెండేసి నల్లా కనెక్షన్లు ఉన్నాయి. అధికారుల క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను చూపించాలని కోరగా.. అందులో ఒక నల్లా కనెక్షన్‌కు మాత్రమే ధ్రువ పత్రాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఈ ఏడుగురు వినియోగదారులపై స్థానిక రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నీటి సరఫరా చేసేందుకు ఉపయోగిస్తున్న ఎలక్ట్రికల్ మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. జలమండలి అధికారుల ఫిర్యాదు మేరకు ఏడుగురిపై పీడీపీపీఏ చట్టం సెక్షన్ 3, భారతీయ న్యాయ సంహిత 326(ఏ) 303 (2) సెక్షన్ కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. జలమండలి అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా తాగునీటి నల్లా, సీవరేజీ పైపులైన్ కనెక్షన్లు తీసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఎవరైనా అక్రమ నల్లా, సీవరేజీ కనెక్షన్లు గుర్తిస్తే జలమండలి విజిలెన్స్ బృందానికి 99899 98100, 99899 87135 ఫోన్ నంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు.

సైబర్ బాధితులకు రూ.8.44 లక్షలు రీఫండ్

సిటీబ్యూరో, నవంబర్ 27(నమస్తే తెలంగాణ): రెండు వేర్వేరు కేసుల్లో రూ.8.44లక్షలు సైబర్ బాధితులకు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు రీఫండ్ చేయించారు. యూకేలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించి 52 ఏండ్ల మహిళ వద్ద నుంచి సైబర్ నేరగాళ్లు రూ.4,22,560 కాజేయడంతో సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు జరిపిన ఇన్‌స్పెక్టర్ కె.ప్రసాద్‌రావు బృందం బాధితురాలి బ్యాంకు ఖాతాకు పోయిన సొమ్ము రూ.4,22,560 వాపస్ చేయించారు. అలాగే 49 ఏండ్ల మహిళకు పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో రూ.7,65,110 మోసం చేశారు. వీటిలో బాధితురాలికి రూ.4,23,667ను రీఫండ్ చేయించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, విస్సావత్ సీత C/o విస్సావత్ బాబ్య వయస్సు 47 సం॥లు, వృత్తి : వ్యాపారము, గ్రామం: 1-83/2, బడంపల్లి తాండ, దోమ మండలము, వికారాబాద్ జిల్లా. తెలంగాణ రాష్ట్రము వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్థిని తనభాపెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచినందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : గ్రామం బడంపల్లి తాండ, దోమ మండలము, వికారాబాద్ జిల్లా. ఇం.నెం. 3-30A, Assessment No. 320999400180 మొత్తము విస్తీర్ణము 151.11 చదరపు గజములు ఇందులో నిర్మితమైన ఇంటి విస్తీర్ణము గ్రౌండ్ ఫ్లోర్ ముందు పైకప్పు R.C.C తో నిర్మిత భాగము 1197 చదరపు ఫీట్లు.
హద్దులు : తూర్పు: C.C. రోడ్డు **పడమర:** C.C. రోడ్డు. **ఉత్తరము:** సేరి మరియు మనకి బాయి ఇల్లు. **దక్షిణము:** జగదీష్ ఇల్లు.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, వరదా శివరామ్ తండ్రి వరదా బాపన్న వయస్సు 30సం॥లు, వృత్తి: వ్యాపారము, నివాసము ఇం.నెం. 3-4-90/1, ఆదర్శ్‌నగర్, బండ్లగూడ జాగీర్, కాళీమందర్, రాజేంద్ర నగర్, డాన్ బస్కోనగర్, రంగారెడ్డి జిల్లా వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్థిని తనభాపెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచినందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : ఇలాక ఫరూఖ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ వారి అధికార ప్రాంతము ఫరూఖ్ నగర్ మండలము, ఫాదీనగర్ మున్సిపాలిటీ, సోలిపూర్ గ్రామ శివారులో సర్వే నెం. 170ఆ2, 170/ఈ, 170/ఆ5, 170 ఆ5, 170ఆ6, 170 ఆ7 లో గల ప్లాటు నెం.(31) యొక్క వైశాల్యము 160.00 చ.గజములు సమానమగు (133.77) చ.మీ. గలదు.
హద్దులు : తూర్పు: 30.00' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాటు నెం.22, **ఉత్తరము:** ప్లాటు నెం.30, **దక్షిణము:** ప్లాటు నెం.32.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

రూ.1.51లక్షల విలువైన విదేశీ మద్యం పట్టివేత

పంలో ఉన్న గుణశేఖర్, ఫయాజ్‌లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.1.50లక్షల విలువజేసే 18 జానీ వాకర్, 3 శివాజి రీగల్ విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును అమీర్‌పేట ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. విదేశీ మద్యం బాటిళ్లు పట్టుకున్న ఎస్‌టీఎఫ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

సిటీబ్యూరో, నవంబర్ 27(నమస్తే తెలంగాణ): విదేశీ మద్యం అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ. 1.50లక్షల విలువజేసే 22 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఎస్‌టీఎఫ్ సీఐ నాగరాజు కథనం ప్రకారం.. చెన్నైకి చెందిన ఆది శివరగుణ శేఖరన్, ఫయాజ్ ఖాన్ చెన్నై విమానాశ్రయంలో సెల్‌ఫోన్‌ల దుకాణం నిర్వహిస్తున్నారు. అయితే తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో తెలిసిన వారి ద్వారా చెన్నై విమానాశ్రయంలో విదేశీ మద్యం బాటి